# ప్రేమ వైద్యం

గోటేటి లలితాశేఖర్




హైమా! మన పెళ్ళయి ఏడేళ్ళయింది" అన్నాను.

"ఈ విషయం చెప్పటం ఇది ఏడోసారి" అంది హైమ వంటింట్లోంచే.

"ప్రేమజీవితాల్లోకి, మొనాటనీ, బోర్‌డమ్ ప్రవేశించే దశట ఇది. ప్రేమికులు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన సమయం. కొంత మార్పుని, ఏకాంతాన్ని కలుగజేసుకోవాలిట" అన్నాను.

"ఆ ప్రేమనాథన్‌గారి ఉవాచేనా?" అంది వేడి కాఫీ బల్లమీదుంచి.

డాక్టర్ ప్రేమనాథన్‌తో నాకు పరిచయ భాగ్యాన్ని కలిగించినవాడు నా సహోద్యోగి బైరాగి. ప్రేమనాధన్ కొత్తతరహా వైద్యుడుగా పేరు తెచ్చుకున్నాడు. క్యూరబుల్, ఇన్‌క్యూరబుల్ జబ్బులన్నింటినీ తగ్గించేస్తున్నాడని జనం చెప్పుకుంటున్నారు. బైరాగి కోర్కెమీద ఇద్దరం వెళ్ళాం.

'బాధేమిటి?' అడిగాడు ప్రేమనాధన్ బైరాగిని.

"నిద్రపట్టదు. తిన్నది అరగదు. కాళ్ళు

# ఆకుల్లో మందులు

కొత్తిమీర, కరివేపాకు లేకుండా మన ఆంధ్ర ప్రదేశ్‌లో వండే వంటకాలుండవేమో! అంతగా మన జీవనాలతో మమేకమైపోయిన ఈ జంట ఆకులు రసం, సాంబారు, కూరలు, మసాలాలు, పులిహోర వంటి వాటిల్లో ప్రధానంగా వాడుతుంటారు. ఈ రెండిట్లోనూ మనకు తెలియని ఔషధ విలువలెన్నో ఉండటంవల్ల ఎన్నో [illegible]లకు తెలియకుండానే మందులు తీసుకుంటున్నామన్న మాట! ఆ ఔషధ విలువలేంటో ఒకసారి పరిశీలిద్దాం.

మొదట కొత్తిమీర తీసుకుంటే వంటింటి ముఖ్య పదార్థాల్లో ఒకటైన ధనియాలు నాటితే కొత్తిమీర మొక్కలొస్తాయి. దీని ప్రస్తావన మనకు అలనాటి బైబిల్‌లోనూ కనిపిస్తుంది. దీని శాస్త్రీయ నామం 'కొరియాండ్రం సటివం ఎల్'.

కొత్తిమీరగానీ, ధనియాలుగానీ ప్రధానంగా కడుపు సంబంధించిన సమస్యలకు (జీర్ణక్రియ, మలబద్ధకం, అతిసారం, పిత్తాశయ వ్యాధి, మూలవ్యాధి, గ్యాస్ (ట్రబుల్ వగైరా) అద్భుతంగా పనిచేస్తుంది. జ్వరం వల్ల వచ్చే బడలిక, తాపం లను కూడా కొత్తిమీర తగ్గిస్తుంది.

మూత్ర విసర్జనలో సమస్యలున్నవారికి కొత్తిమీర ఓ వరం.

గొంతులోని కఫాన్ని తొలగించి వాంతులు, వికారం, పైత్యం వగైరాలను తగ్గిస్తుంది.

కడుపులో నులి పురుగులున్నవారు కొత్తిమీర క్రమం తప్పకవాడితే త్వరగా [illegible]

లైంగిక పటుత్వం [illegible]

[illegible] ధనియాలు కలిపి పేస్టులా చేసుకుని ముఖానికి రాసుకుంటే మొటిమలు నివారణ అవుతాయి. ఇక కరివేప



విషయానికొస్తే మన వంటకాలలో మొదట వేసేది ఇదే. తినేటపుడు మొదట తీసిపారేసేది ఇదే. అందుకే 'కరివేపలా వాడుకుని తీసి పారేశాడు' అంటుంటారు కొందరు తమను నిర్లక్ష్యం చేసిన వారి గురించి చెప్తూ.

దీని ఆకులు ఘాటుగా ఉండి ఓ రకం వగరు రుచినిస్తాయి. [illegible]

పైత్యాన్ని అరికడుతుంది. నిస్సత్తువగా వున్నా కరివేప తినడం వల్ల ఉత్సాహం పుంజుకోవచ్చు.

కంటి వ్యాధుల నివారణకు కూడా ఇది మంచి ప్రయోజనకారి.

క్రమం తప్పక ప్రతిరోజూ ఆహారంలో కరివేప ఆరునెలలు వాడితే మధుమేహం నివారించ వచ్చు.

కొలెస్ట్రాల్‌ను అదుపులో వుంచి అతి మూత్ర వ్యాధిని నివారిస్తుంది.

కరివేప ఆకులు నేతిలో వేయించి తింటే రక్త విరేచనాలు అరికడతాయి.

కరివేప ఆకులు కషాయం చేసుకుని తీసుకుంటే కడుపు నొప్పి, వాంతులు, వికారం, ఎక్కిళ్ళు తగ్గుతాయి.

జీర్ణ వ్యవస్థను క్రమబద్ధీకరించటంలో కరివేప తనదైన పాత్రను పోషిస్తుంది.

కొత్తిమీర, కరివేప కలిగించే అపరిమిత ప్రయోజనాలు చూశారు కదా! ఇక మీద మీరు తినేటప్పుడు వాటిని ఏరి పారేయకండి. మొదట్లో కొద్దిగా వగరుగా అనిపించినా అలవాటైపోతుంది. కొన్ని వందల మంది స్పెషలిస్టు వైద్యులు చేయలేని, ఈ జంట ఆకులు చేస్తాయి. గుర్తుంచుకోండి.

**బి. సువర్ణశాస్త్రి**

పీకుడు, తొందరగా అలసట చెందడం దేనిపట్ల ఉత్సాహం వుండదు. తరుచుగా జలుబు చేస్తుంది" మా వాడు 'పేథాలజీ' వివరిస్తున్నాడు.

"ఏమన్నా మందులు వాడారా?"

"ఆ.. ఎలోపతీ, హోమ్యోపతీ, నేచరోపతీ, ప్రాణిక్ హీలింగ్, ఆయిల్ పుల్లింగ్, గార్లిక్ హీలింగ్, బి.యస్.వై. పచ్చికూరలు, పండ్లు కందమూలాలు అన్నీ అయ్యాయి." అన్నాడు.

"కానీ మా బైరాగి దేన్నీ అంటించుకోకుండా, తమరాకుమీద నీటిబొట్టులా మిగిలిపోయాడు" నేను పూర్తిచేశాను బైరాగి మాటల్ని.

చిన్నగా నవ్వి, బైరాగి ముఖంలోకి దీర్ఘంగా చూశాడు నిముషంపాటు. నాకప్పుడు తెలియవు అవి వర్తిచూపులు గావని, ఎక్స్‌రేలు, స్కానింగు మిషన్లని.

రెండు నిముషాలాగి,

"మీది అక్రమసంబంధం" అన్నాడు.

ఆ మాటకు ఇద్దరం ప్రక్కన బాంబు పడ్డట్లు ఉలిక్కిపడ్డాం.

"మా వాడికి అలాంటి దుర్వ్యసనాలు లేవుసార్. కనీసం కాఫీ, వక్కపొడి కూడా" బైరాగి అవునన్నట్టు దీనంగా తలూపాడు.

"ఎందుకంత కంగారుపడతారూ? అక్రమము అంటే క్రమము లేకపోవడమేగా?" స్కూల్లో పిల్లల్లాగ బుద్ధిగా తలూపా.

"క్రమము అంటే ఆర్డర్ అనేగా?" మళ్ళీ తలూపా.

"మీ భార్యభర్తల సంబంధంలో అన్యోన్యత లోపించిన కారణంగా సంబంధం అక్రమంగా ఉంది అంటాను" ఇది ప్రేమనాధన్ స్వంత డిక్షనరీకు సంబంధించిన అర్థం. అయితే క్రమత ఎక్కడున్నట్టూ? క్రమసంబంధాల్లో అక్రమత ఏర్పడినప్పుడు, అక్రమ సంబంధాల్లో క్రమత ఉండొచ్చునా? నా ప్రశ్న నా గొంతులోనే ఉండి పోయింది.

"మీది కమర్షియల్ వివాహం?" అన్నాడు ప్రేమనాధన్.

"అవును వాళ్ళ నాన్న ఉద్యోగం వేయిస్తా నంటేనే ఈ పెళ్ళికి ఒప్పుకున్నాను."

"మీ భార్యకు మీమీదకంటే, ఇంట్లో వున్న వస్తువులందు అనురక్తి" కాస్త ఇబ్బందిగా తలూపాడు బైరాగి.

"పిల్లలు రెసిడెన్షియల్ స్కూల్లో చదువు తున్నారు" ప్రేమనాధన్‌కు జ్యోతిషం కూడా తెలిసుండొచ్చని నిర్ధారించుకున్నాను. ప్రేమనాధన్ దీర్ఘంగా నిట్టూర్చి ఇలా అన్నాడు.

"బైరాగ్గారూ! మీలో ప్రేమలేమి ఎనభైశాతముంది. తొంభై శాతం వరకూ ప్రాణహాని ఉండదు." బైరాగి కాస్త ఇబ్బందిగా కదిలాడు.

"చూడండి ప్రేమ ప్రాణవాయువు లాంటిది. ప్రేమలేని జీవితం నీళ్ళులేని కొబ్బరికాయ లాంటిది. నీళ్ళ సౌకర్యంలేని పాలరాతి భవంతి వంటిది. ఎప్పుడైతే మనిషిలో ప్రేమించే శక్తి, తద్వారా ప్రేమను పొందే యోగ్యతా లోపిస్తాయో అప్పుడు రోగనిరోధక శక్తిని కోల్పోయిన మనసునూ, దేహాన్ని జబ్బులు పీడిస్తాయి. డబ్బు సమస్యలు, పిల్లల సమస్యలు, ఆఫీసు పని ఒత్తిళ్ళు, భక్తి, భయం, టి.వి. నిస్సారమైన తిండి. అర్థంలేని మాటలు. అర్థం కాని పాటలు. సౌండు పొల్యూషన్ ఇలా ఒక్కటేమిటి?"

బైరాగి శ్రద్ధగా వింటున్నాడు.

"మీ మిత్రుడు ముఖంలోకి చూడండి. వారిలో ప్రేమ ఎనభై శాతం వరకూ పచ్చగా, ఆరోగ్యంగా వుంది. వీరిది ప్రేమవివాహం అయ్యుండాలి ముందైనా, తరువాతైనా. అలాగని అన్ని ప్రేమవివాహాల్లోనూ ప్రేమ మిగలాలని లేదనుకోండి" అన్నాడు నవ్వుతూ.

నేను అదిరిపడ్డాను. అనుమానం లేదు ప్రేమనాధన్‌కు. అతీంద్రియ శక్తులేవో ఉన్నాయి. మాది ప్రేమవివాహమన్న విషయం 'మాకు తప్ప ఈ ప్రాంతంలో ఎవరికీ తెలియదు. ప్రేమనాధన్ గొప్ప మెడికల్ ఎథిక్స్ ఫాలో అయ్యే వాడు. సమస్త రోగాలను బహిరంగంగా చర్చించినా పరిష్కారాలు మాత్రం, డాక్టరుకు పేషెంటుకూ మధ్యనే నిలిచేవి. ప్రేమనాధన్ ప్రిస్క్రిప్షన్ రాస్తున్నాడు.



## నిర్మాతగా ఖుష్బూ!

నటి ఖుష్బూ నిర్మాతగా ఓ సినిమా తీయబోతోంది. ప్రశాంత్ హీరోగా చేస్తున్న ఈ సినిమాకి తన భర్త సి. సుందరం దర్శకత్వం వహిస్తాడట. ఇప్పటి వరకూ తనను ఆదరించిన తమిళ ప్రేక్షకుల అభిరుచి ఎలాంటిదో తనకు తెలుసని, దానికి తగ్గట్టుగానే సినిమా తీస్తానని కూడా మంత్రపాఠంగా చెబుతోంది. అంటే ప్రేక్షకులకు కొత్త అందాలు కనువిందు చేయబోతున్నాయన్నమాట!

నేను గోడలపై అందంగా ఉన్న రాధాకృష్ణుల చిత్రపటాలను, బోసినవ్వుల పసిపాపల బొమ్మలను చూస్తున్నాను. వెండి కూజాలోంచి ఘుమఘుమలాడుతున్న అగరుధూపం పక్క గదిలోంచి లోసౌండులో శ్రావ్యంగా వినవస్తున్న జగజీత్‌సింగ్ గజల్స్.

* * *

షిర్డీ యాత్ర అనంతరం ఓ వారం తరువాత నేను ఆఫీసులో అడుగుపెట్టాను. మా బైరాగిలో గొప్ప మార్పు ఆఫీసంతా వెలిగించేస్తోంది. ఎన్నడూ నవ్వని బైరాగి ముఖంలో నవ్వులు, కరచాలనాలు, పలకరింపులు, పనిలో ప్రాంప్ట్‌నెస్. కొత్తచొక్కా, పెర్‌ఫ్యూమ్ సుగంధాలతో ఆఫీసుకు శోభ తెచ్చాడు.

నాకు ప్రేమనాధన్ మీద గురి కుదిరింది. రోజూ సాయంత్రాలు ప్రేమనాధన్‌తో గడపటం. అష్టపదులు విని ఆనందించడం, హైమ చేతి వంటలు రుచి చూపించడందాకా మా పరిచయం స్నేహంగా మారింది.

నాకూ ప్రేమనాధన్‌కూ మధ్య నడిచే సంభాషణల్లో ఎక్కువభాగం ప్రేమలేమి తద్వారా కలిగే అనర్థాలు ఎక్కువగా చోటు చేసుకునేవి. తానెరిగిన వివిధ రకాల మనస్తత్వాలను, జీవితాలను వివరించేవాడు. ఒక సున్నిత హృదయుడు, భావుకుడు యాభై ఏళ్ళకే అర్థాంతరంగా గుండె శరించి చనిపోవడానికి కారణం అహర్నిశలూ అతని భార్య అంట్లు తోమడమేనంటాడు. మరో సందర్భంలో స్థూలకాయంతో బాధపడుతున్న వనితామణిని చూపించి "ఈమె పూర్వాశ్రమంలో మంచి డాన్సర్, రజ్జిణి, పాటలు పాడేది. తిండిపుష్టి గల భర్తకు భార్య అయ్యాక అతగాడికి వివిధ రకాల భక్ష్య, భోజ్య, లేహ్య పానీయాదులు నివేదించడం మినహా ఏమీ పొందలేకపోవడంతో, వండినవన్నీ కసిగా తినేసి దాదాపు మూడువందల కేజీల బరువుకు పెరిగిపోయిందట. కొన్ని సందర్భాల్లో గుడి మెట్లపైన వేమన ఫోజులో కూర్చున్న మనిషిని చూపించి, ప్రేమ నెక్కువై వికటించిన స్థితికి పర్యవసానం అంటాడు. తల్లి వెర్రి గారాబానికి, కొత్త భార్య ప్రేమ పోటీ పడటంతో ఆ చేత్తో కాఫీ, ఈ చేత్తో టీ ఒకేసారి తాగలేక, వాగ్యుద్ధాలను నివారించలేక, గృహస్థాశ్రమాన్ని విరమించుకుని ఇలా యోగివేమన భంగిమలో సెటిల్ అయ్యాడట. నిత్యం సణుగుతూ, గొణుగుతూ, నసపెడుతున్న భర్తను చాలా ఏళ్ళు భరించిన ఒక సాధ్వీమణి ఒక శుభముహూర్తాన అప్పడాల కర్రతో ఒకటిచ్చిన దురదృష్టకరమైన దుస్థితికి మనుష్యుల్లోని ప్రేమరాహిత్యమే కారణమంటాడు.

ఇలా ఎన్నో విషయాలను సహేతుకంగా వివరించిన ప్రేమనాధన్ ఒంటరి జీవితానికి కారణం మాత్రం తెలియరాలేదు.

వేడి వేడి పెసరట్టు పెనం మీంచి డైరెక్టుగా ప్లేటులో పడి నా చేతికొచ్చినట్టుంది. పేగులు చురుక్కుమన్నాయి. అంతకంటే వేడిగా, వాడిగా వున్న హైమ చూపులు నాకు ప్రజన్స్ ఆఫ్ మైండ్‌ను ప్రసాదించాయి.

"అదే కూడదంటాడు ప్రేమనాధన్ హైమ వదీ! ఆ పెసరట్టే చిరునవ్వుతో ఇవ్వొచ్చుగా. ఇలా ధుమధుమలాడకపోతే?" అన్నాను ఉప్మాలో జీడిపప్పుల కోసం వెదుకుతూ.

"మరే నాలుగురోజులు మీ ఎదురుగా చిరునవ్వుతో కూర్చుంటాను. బాబుగాడికి తలంటు పొయ్యండి. మిక్సీ పాడయ్యింది చూసుకోండి. ఆదివారం పనిమనిషి రాదు. మంచినీళ్ళు రెండు రోజులదాకా రావుట. పక్కింటి నుండి తెచ్చుకోకపోతే బాత్‌రూం కంపు భరించలేం."

"అమ్మా! పెనం మీంచి పొగలొస్తున్నాయ్" అరుస్తోంది పాప.

"ఇదుగో మీ నాన్నగారు వస్తున్నారు చిరునవ్వుతో" అంది హైమ కూర్చున్న చోటు నుండి లేవకుండా. పాపకు హైమ భాషా సంస్కృతి అర్థం కాలేదు. మళ్ళీ శక్తి మీరా అరిచింది.

"అయ్యగారూ! మిమ్మల్ని డాక్టరుగారు సాయంకాలం రమ్మన్నారు. అప్రస్తుత ప్రసంగి వాచ్‌మన్ వచ్చి చెప్పి పోయాడు.

"పోనీలే హైమా నీకు చేతైనట్టే వండు" అన్నాను రెండో పెసరట్టు మాడిపోవడం ఇష్టం లేక.

* * *

సాయంత్రం ఆరు దాటుతోంది. ఇద్దరం కుర్చీలు ఆరుబైట వేసుకున్నాం. మధుమాలతిని తాకిన పిల్లగాలి మత్తుగా వీస్తోంది. ప్రేమనాధన్ నుదుటిపై తెల్ల వెంట్రుకలు గాలితో ఆడుకుంటున్నాయి.

## పెళ్ళయినా..తిప్పలు తప్పలేదు!

"సిమ్రాన్‌ని హనీమూన్‌కి ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్ళనియ్యను" అంటూ స్టేట్‌మెంటిచ్చాడు ఓ పెద్దాయన. సిమ్రాన్ పెళ్ళంటే గిట్టని వ్యక్తి ఈ మాట అన్నాడనుకుంటే పొరపాటే! సిమ్రాన్ పెళ్ళి చేసుకోవడం వల్ల కోట్లకు కోట్లు పెట్టి తీస్తున్న సినిమా మధ్యలో ఉండడంతో ఆక్రోశం పట్టలేక ఈ విధంగా స్టేట్‌మెంటిచ్చాడాయన పాపం! అంతేగాక సినిమాకి ఒప్పందం కుదుర్చుకునే టప్పుడు తను పెళ్ళి చేసుకుంటున్నట్లు చెప్పలేదట సిమ్రాన్. 'తను పెళ్ళి చేసుకుంటున్నట్లు నీకెందుకు చెప్పాలని' ఆయనగారిని విలేఖరులడిగితే "పెళ్ళి చేసుకున్న హీరోయిన్ అంతకు ముందున్నంత కసిగా ఎవరు చూస్తారండీ!" అంటూ సమాధానమిచ్చాడు ఆ పెద్దాయన. ముచ్చటగా పెళ్ళి చేసుకొని ముద్దూ మురిపెం తీర్చుకోవాలని తహతహలాడిన సిమ్రాన్ మాత్రం 'ఇదేం పాడు పీడ' అనుకుంటూ చాటుమాటుగా ఆయనగారిని సర్ది చెప్పడానికి ప్రయత్నాలు మొదలు పెట్టిందట!



"రాజా! సుజాత నన్ను గాఢంగా ప్రేమించింది" అన్నాడు ఉపోద్ఘాతంగా.

ఉత్సాహంగా కుర్చీ ముందుకు లాక్కున్నాను. ఎర్రబారిన నింగిమెరుపు నక్షత్ర కాంతిలో విలీనం అయ్యేవరకూ, ప్రేమనాధన్ తన ప్రేమ చరిత్రను చెప్పుకుపోయాడు. తల్లి వైద్యం కొరకు వచ్చిన సుజాత పరిచయం. తరువాత ఆమె తన ప్రేమను వ్యక్తీకరించడం. తండ్రి చనిపోయిన చెల్లెళ్ళ పెళ్ళి బాధ్యతలు, తమ్ముడి విదేశీ చదువులు లక్ష్యంగా వున్న ప్రేమనాధన్ కొరకు నాలుగేళ్ళు ఓపిగ్గా నిరీక్షిస్తుంది. ఎంతకూ ఉలకని, పలకని ప్రేమనాధన్‌కు, గీతగోవిందాన్ని గాలిబ్ కవితలను కానుకగా ఇస్తుంది. ఆఖరు చెల్లెలి పెళ్ళిలో కలిసి "నువ్వు మిస్ అయిన దేమిటో, నీకు తెలిసే దురదృష్టం నీకెన్నడూ రాకూడదని దేవుణ్ణి ప్రార్థిస్తాను" అని చెప్పి ప్రేమనాధన్ ప్రజంటు చేసిన దేశభక్తుల చరిత్రలు, ఆది శంకరుల భజగోవింద శ్లోకాలను తీసుకుని వెళ్ళిపోతుంది. చెల్లెళ్ళు, తమ్ముడు వాళ్ళ నిజగృహాలకు, తల్లి పరలోకానికి వెళ్ళి పోయాక ప్రేమనాధన్‌కు ప్రేమ వెలితి తెలియవచ్చింది. తీరుబడిగా సుజాతను అర్థం చేసుకోవడం ప్రారంభిస్తాడు.

పోనీ ఆమె అడ్రసు? అడిగాను.

"తెలియదు" అన్నాడు నిర్వేదంగా.

* * *

తరువాత కొద్దిరోజులకే నాకు వైజాగ్ ట్రాన్సఫర్ కావడంతో. నాకూ, ప్రేమనాధన్‌కూ మధ్య ఎడం ఏర్పడింది. రెండేళ్ళుగా నాకు ప్రేమనాధన్ కుశలం తెలియదు.

ఆదివారం సాయంత్రం బీచ్‌లో ఉండగా హైమ అంటోంది, "ఏమండీ! ఆయన మీ ఫ్రెండ్ బైరాగి కదూ?" చూస్తుండగానే వచ్చి సంతోషంగా చేతులు పుచ్చుకున్నాడు.

"ఎన్నాళ్ళయింది రాజా! నార్త్ వెళ్ళాక నాకెవ్వరి సంగతీ తెలియదు" పిచ్చాపాటీ ముగించి బయల్దేరబోతూంటే అడిగాడు బైరాగి,

"డాక్టరు ప్రేమనాధన్‌ను చూశావా?"

"లేదు ఎలా ఉన్నారు? ఎక్కడున్నారు? లెటరు రాస్తే తిరిగొచ్చింది."

"హాస్పిటల్‌లో ఉండగా చూశా. బాగా నీరసించిపోయాడు. ఇక కష్టమేననిపించింది. మంచిమనిషి బాసూ, నాకు తెలిసి ఒకరిద్దరు పేద విద్యార్థులకు చదువు చెప్పించాడు. ఆయన మాటలకో గొప్ప హీలింగ్‌టచ్ ఉండేది. అన్నట్టు నీ గురించి అడిగాడు" అన్నాడు.

"ఇది ఎన్నాళ్ళయిందీ?" గుండె బరువుగా అన్పించింది.

"రెండు నెలల క్రితమేగా, రాజ్యం! మనం విజయవాడ వెళ్ళిందీ?" అడిగాడు పక్కనున్న ఆమెను ఉద్దేశించి.

ఆమె అవునన్నట్టు తలూపింది.

ఇంటికి తిరిగి వస్తూంటే హైమ అడుగుతోంది. "ఏమండీ! ఆమె బైరాగి భార్య కాదు ఎవరు మరీ?"

"ప్రేమనాధన్" అన్నాను ఎటో చూస్తూ..

హైమ నవ్వబోయి నాముఖంలోకి చూస్తూ "పాపం ఏం జబ్బు చేసిందో?" అంటోంది సానుభూతిగా.

ప్రేమవైద్యుడి అస్వస్థతకు కారణం ఎరిగిన నేను, అతనికి మామూలు డాక్టర్లిచ్చే మందులు ఏపాటి పని చేస్తాయో ఎరుగనా?

"డబ్బు కూడా అక్కరలేని వారున్నారు రాజా! ఈ లోకంలో. కానీ ప్రేమ అక్కరలేని దెవరికీ? ప్రేమ ఇవ్వడమే ప్రేమను పొందే మూల సూత్రమని ఎందరికి తెలుసునూ? మనిషిని మనిషిగా గుర్తించి స్పందించడమేగా ప్రేమంటే. మనిషి సుఖశాంతులకే గాక, వ్యక్తిత్వ వికాసానికి ప్రేమను పొందడం అత్యావశ్యకమని, ప్రతీ సక్సెస్‌ఫుల్ ఆర్గనైజేషన్ వెనుక ప్రేమసూత్రం తెలిసిన ఓ కథానాయకుడున్నాడని, సైకాలజిస్టులు వెల్లడించినా, తాత్వికులు బోధించినా ప్రేమేగా" ప్రేమనాధన్ మాటలు జ్ఞాపకమొస్తున్నాయి. చెమర్చిన నాకళ్ళను చూసి అనునయంగా భుజం మీద చెయ్యి వేసింది హైమ.

* * *

రైళ్ళ రాకపోకలతో, ప్రయాణీకుల సందడితో కోలాహలంగా ఉంది రైల్వేస్టేషను. హైమ చిన్న తమ్ముడి పెళ్ళికి రెండు రోజులు ముందుగానే బయలుదేరాం. విజయవాడలో రైలు ఆగగానే బుక్‌స్టాల్ దగ్గరకు పరుగెత్తాను.

భుజం మీద చేయి పడేసరికి తల తిప్పి చూశాను. "డాక్టర్ ప్రేమనాధన్" నా నోట మాట పెగల్లేదు.

"రాజా! నువ్వేనా? అవునో, కాదోనని చూస్తున్నాను" ఆప్యాయంగా కౌగలించుకున్నాడు. నా కళ్ళను నేనే నమ్మలేక తేరిపార చూశాను. ప్రేమనాధన్ పదేళ్ళ వయసు వెనక్కు తగ్గిన నవయువకుడిలా.

"రాజా! ప్రేమకు దివ్య శక్తులుంటాయని చెప్పలా? ఇదిగో నా సుజాత! టెలిపతీ పని చేసింది" అన్నాడు. పక్కనే నిలబడి చిరునవ్వుతో మా వైపు చూస్తున్న ఓ నడివయసు స్త్రీమూర్తిని పరిచయం చేస్తూ.

"నమస్కారమమ్మా!" ఆశ్చర్యానందాలతో అన్నాను. నేను తేరుకోకుండానే ప్లాట్‌ఫాం మీద జనం కోలాహలం. ట్రెయిన్ వస్తున్న ఎనౌన్స్‌మెంటు. రాజా తిరుపతి వెళుతున్నాం. వచ్చాక కలుస్తాను అంటూ ఆమె చేయందుకుని వడివడిగా నడచిపోతున్న ప్రేమనాధన్‌ను చూస్తూ అప్రయత్నంగా అనుకున్నా "ప్రేమ అన్ని రోగాలనీ కుదిర్చే దివ్యౌషధం". ❋

## నేను మాత్రం తక్కువ తిన్నానా?

'సినిమా పూర్తయినా ప్రియాంక చోప్రా డబ్బింగ్ చెప్పడానికి రావట్లేదు మొర్రో' అంటూ లబోదిబోమంటున్నాడు బాలీవుడ్ నిర్మాత. తీరా ఆరా తీస్తే తనకిస్తానన్న రెమ్యూనరేషన్ 21 లక్షలకుగాను 8 లక్షలే ఇచ్చాడట ఆ నిర్మాత. మిగతావి ఇమ్మంటే తరువాత చూద్దాంలే అని సమాధాన మిచ్చాడట. దాంతో కడుపు మండిన ప్రియాంక డబ్బింగ్ కూడా తర్వాత చెబుతాలే అందట. ఎన్నాళ్ళకీ సినిమా పూర్తవక పోవడంతో ఇప్పుడు మేల్కొని డబ్బిస్తాం రమ్మంటే, ఇప్పుడు మళ్ళీ కొత్తగా డేట్స్ ఇవ్వాలి కాబట్టి మరికొంత ఇస్తేగానీ రానందట ప్రియాంక. అయినా కుక్కిన పేనులా ఆ డబ్బు చెల్లించడానికి సరేనన్నాడట నిర్మాత. కుక్క కాటుకి చెప్పుదెబ్బంటే ఇదేనేమో!

